

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

23 జులై 2025 పేజీలు : 08




2లో..

ముత్తుకూరు హైస్కూలులో

## డిజిటల్ క్లాస్ రూమ్

మంచులక్ష్మి సారధ్యంలోని టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ సహకారంతో ఏర్పాటు

ప్రతి బిడ్డ సంరక్షణను

## ఒక బాధ్యతగా భావించండి



- అంకితభావంతో విధులు నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు
- ఐసిడిఎస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ ఆనంద్ సుమారు 3 గంటల సమీక్షతో అంగన్వాడీల బలోపేతంపై
- కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ

లోపల పేజీలో



ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటును

## వేగవంతం చేయండి

- ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌కు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి
- సిబ్బంది క్వార్టర్స్‌కు స్థల ఎంపికపై చర్చ

2లో

## కూటమి మోసాలను ఎండగడతాం



వివరాలు 6లో

## షుగర్ ఫ్యాక్టరీని పరిశీలించిన

### మంత్రి భరత్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

పోతిరెడ్డి పాలెంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నెల్లూరు చేరుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి కోవూరు షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు.

వివరాలు 2లో





దేశంలో వ్యవసాయ శ్రామిక శక్తి తగ్గుదల

## వాస్తవమేనా ?

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

వ్యవసాయ శ్రామిక శక్తి వాటా 1991లో 60 శాతం నుండి 2023 నాటికి కేవలం 39 శాతానికి పడిపోయిందనేది వాస్తవమేనా అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. మంగళవారం లోక్‌సభలో ఆయన పలు అంశాలపై వివరాలు కోరారు. అమెరికా (95శాతం), బ్రెజిల్ (75శాతం), చైనా (60శాతం) వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలో వ్యవసాయ యాంత్రీకరణ 45శాతం మాత్రమే ఉండటానికి కారణాలు తెలియజేయాలన్నారు. అలాగే చిన్న, సన్నకారు రైతులకు యాంత్రీకరణను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని వ్యవసాయ యంత్రాలు, వాటి భాగాలపై 5 శాతం లేదా 0 శాతం జీఎస్‌టీతో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందించేందుకు ఉపయోగపడుతుందనేది నిజమేనా.. అని, అయితే యాంత్రీకరణను ప్రోత్సహించడానికి, శ్రామిక శక్తిని పెంచడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశంలో వ్యవసాయ యాంత్రీకరణ ఆయా రాష్ట్రాల భౌగోళిక, సామాజిక – ఆర్థిక పరిస్థితులు, పండించిన పంటలు, నీటిపారుదల సౌకర్యాలు వంటి వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) 2020–21 అంచనాల ప్రకారం, దేశంలోని వివిధ పంటలు, వాటి వ్యవసాయ కార్యకలాపాలలో వ్యవసాయ యాంత్రీకరణస్థాయి మారుతూ ఉంటుందని చెప్పారు. మొత్తం మీద, పంటల వారీగా సగటు యాంత్రీకరణ స్థాయిలను పరిశీలిస్తే.. విత్తన పడకల తయారీకి 70 శాతం, విత్తడం/నాటడం/మార్పిడి కోసం 40శాతం, కలుపు తీయడం, అంతర్–సంస్కృతికి

-మిగతా 2లో

నెల్లూరు రూరల్‌లో

## అభివృద్ధి పరుగులు

- అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలి
- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధరరెడ్డి



నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, మనుమసిద్ధి నగర్, ఎల్ షాద్ చర్చి వద్ద రూ.90 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.


వివరాలు 2లో

# ప్రతి బిడ్డ సంరక్షణను ఒక బాధ్యతగా భావించండి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న ప్రతి బిడ్డ సంరక్షణను ఒక బాధ్యతగా భావించండి. చిన్నారుల బరువు, ఎత్తును సక్రమంగా నమోదు చేయండి.. బలహీనంగా ఉన్న చిన్నారుల జాబితాను తయారు చేసి పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వండి.. అంకితభావంతో విధులు నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు అవే వస్తాయని ఐసిడిఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉద్బోధించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సుమారు 3 గంటలకు పైగా కూలంకషంగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ఆనంద్, చిన్నారుల బంగారు భవితకు తీసుకోవాల్సిన చర్యలపై ఐసిడిఎస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో చేపడుతున్న పలు కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషణ అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సీడీపీవోలు, సూపర్‌వైజర్లు ఒక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రతి చిన్నారిపై వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా బరువు, ఎత్తు నమోదు చేయాలన్నారు. ఈసారి సమావేశానికి వచ్చేటప్పుడు సూపర్‌వైజర్లందరూ పిల్లల బరువు, ఎత్తు నమోదుచేస్తూ, ఆరు నెలల డేటాతో హాజరు కావాలని ఆదేశించారు. బలహీనంగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారి తల్లి దండ్రులను కలిసి మాట్లాడాలని, వైద్యులను తీసుకెళ్లి చూపించాలన్నారు. మనం చేసే పని పట్ల నిబద్ధత ఉండాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్‌కార్డు లేని చిన్నారులను గుర్తించి త్వరగా ఇప్పించేందుకు ఎంపీడీవోలను సంప్రదించాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టుల వారీగా రికార్డులను పరిశీలించారు. సమావేశంలో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు హైస్కూలులో డిజిటల్ క్లాస్ రూమ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం కోటమిట్టలోని కృష్ణమందిరం మున్సిపల్ ప్రైమరీ స్కూలు ప్రాంగణం వేదికగా అన్ని స్కూళ్లలోని క్లాస్ రూములను టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ ఫౌండర్, సినీనటి మంచులక్ష్మి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంచులక్ష్మితో కలిసి సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి దంపతులు, నెల్లూరు డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, డీఈఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ముత్తుకూరులోని ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ హైస్కూలులో డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు మంచు లక్ష్మి సహకరించారు. ఇందుకు ఆమెకు సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి, శృతి దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఆత్మీయ సత్కారం చేశారు.

## ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటును వేగవంతం చేయండి


**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పీడ్ పెంచారు. ఇప్పటికే పలు దఫాలు ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌ని కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. మరోమారు మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. హాస్పిటల్ ఏర్పాటులో భాగంగా సిబ్బంది క్వార్టర్స్‌కు సంబంధించి స్థల పరిశీలన, ఎంపిక కూడా పూర్తయిందని ఆయనకు వివరించారు. వీలైనంత త్వరగా హాస్పిటల్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే ఈఎస్ఐ బృందం హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని కూడా పరిశీలించిన విషయాన్ని ప్రస్తావించారు. హాస్పిటల్ ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. త్వరితగతిన నిర్ణయం తీసుకుని హాస్పిటల్ ఏర్పాటుకు సహకరించాలని అశోక్‌కుమార్ సింగ్‌కు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## షుగర్ ఫ్యాక్టరీని పరిశీలించిన మంత్రి భరత్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్:** కోవూరు మండలం పోతిరెడ్డి పాలెంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నెల్లూరు చేరుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలసి కోవూరు షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ స్థితిగతులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి.. మంత్రికి వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలను చెల్లించేందుకు నిర్ణయించిందని ఆమె వివరించారు. ఈ మేరకు ఫ్యాక్టరీ స్థలాన్ని ఏపీఐఐసీకి అప్పగించి ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనలకు కృషి చేయాలని ఆమె మంత్రికి విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల స్థాపనతో కోవూరు నియోజకవర్గ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తులపై మంత్రి సానుకూలంగా స్పందించారు. తప్పకుండా స్థానికంగా పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

## నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పరుగులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, మనుమసిద్ధి నగర్, ఎల్ షాద్ చర్చి వద్ద రూ.90 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మితో కలిసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 41వ డివిజన్ అభివృధికి రూ.4.73 కోట్ల నిధులు కేటాయించామన్నారు. 41వ డివిజన్‌లో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్న ప్రాంతమని, ఈ డివిజన్‌ను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నెల్లూరు రూరల్‌లో ఎక్కడికక్కడ ప్రజలకు కావాల్సిన కనీస సౌకర్యాలు మెరుగుపరిచామన్నారు. కార్యక్రమంలో కోక్లస్టర్ ఇంచార్జీ విష్ణుప్రియ, కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు ఉచ్చూరు సురేష్, నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి టీజీ భరత్‌ను కలిసిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్‌ను నగరంలోని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# దేశంలో వ్యవసాయ శ్రామిక శక్తి తగ్గుదల వాస్తవమేనా ?

*(మొదటి పేజీ తరువాయి)*

33శాతం, కోత, నూర్పిడి కోసం 34 శాతం యాంత్రీకరణ ఉందన్నారు. ఫలితంగా మొత్తం సగటు యాంత్రీకరణ స్థాయి 45 శాతంగా ఉందని వివరించారు. ప్రపంచ దేశాల్లో శ్రామిక శక్తి అనేది ప్రాథమిక రంగం(వ్యవసాయం) నుంచి ద్వితీయ, తృతీయ రంగాలకు మారడం సర్వసాధారణంగా జరిగే ప్రక్రియ అని, మన దేశానికి కూడా ఇది వర్తిస్తుందన్నారు. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ), కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్‌పీఐ) నిర్వహించిన పీరియాడ్రిక్ లేబర్ ఫోర్సెస్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) ప్రకారం, వ్యవసాయం, అనుబంధ రంగాలలో కార్మికుల శాతం 2020-21లో 46.5 శాతం, 2021-22లో 45.5 శాతం, 2022-23లో 45.8 శాతంగా ఉందన్నారు. చేతి పనిముట్లు, పశువుల బండ్లు, వంటి వాటికి జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఉందని, అయితే నేల తయారీ, పంట కోత యంత్రాలపై 12 శాతం పన్ను, వ్యవసాయ ఉత్పత్తులను శుభ్రపరచడం, క్రమబద్ధీకరించడం కోసం వినియోగించే యంత్రాలపై 18 శాతం పన్ను విధించబడుతుందని చెప్పారు. వ్యవసాయం అనేది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని, కేంద్ర ప్రభుత్వం విధాన చర్యలు, బడ్జెట్ కేటాయింపులు, వివిధ పథకాలు/కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు మద్దతు ఇస్తుందని మంత్రి వివరించారు. వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ పథకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పాదకతను పెంచడానికి, గ్రామీణ వ్యవసాయాన్ని, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు(ఎఫ్‌పీఓటీ), ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి స్టార్టప్‌ల ఏర్పాటుకు మద్దతు ఇస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణపై ఉప-మిషన్ (ఎస్ఎంఏఎం) కింద చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణను పెంచడం, అధిక ధరల నుంచి రక్షణకు 'కస్టమ్ హైరింగ్ సెంటర్లు (సీహెచ్‌సీలు) అమలు చేస్తున్నామన్నారు. స్మామ్ కింద, వ్యవసాయ యంత్రాలను రైతులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, వ్యవసాయ యంత్రాల కొనుగోలు కోసం రైతుల వర్గాన్ని బట్టి ధరలో 40-50 శాతం ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. రైతులకు అద్దె ప్రాతిపదికన యంత్రాలు, పరికరాలను అందుబాటులో ఉంచే ఉద్దేశ్యంతో సీహెచ్‌సీల ఏర్పాటుకు, ప్రాజెక్ట్ ఖర్చులో రూ.2.50 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. ప్రాజెక్ట్ ఖర్చులో 40 శాతం వ్యవసాయ యంత్ర బ్యాంకుల (ఎంఎఫ్‌బీలు) స్థాపనలకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈశాన్య రాష్ట్రాలలో ఎఫ్ఎం బీలను స్థాపించడానికి ఆర్థిక సహాయం ప్రాజెక్టు వ్యయంలో 95 శాతం ఉందన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీపై క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలో మంగళవారం వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు బిజీ వేముల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీపై వైసీపీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిజీ వేముల పిచ్చిరెడ్డి మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేందుకు అనేక వాగ్దానాలు చేశారని అధికారంలోకి వచ్చిన వెంటనే వాగ్దానాలను మరిచి ప్రజలను మోసం చేశారని ఆయన అన్నారు. చంద్రబాబు ప్రజల కోసం చేసిన వాగ్దానాలను వివరించేందుకే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో మండలంలోని ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో ప్రోక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యాక్టివిటీ కార్యదర్శి బట్రెడ్డి



జనార్దన్ రెడ్డి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు అల్లంపాటి సుధాకర్ రెడ్డి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కోడి నాగ శేషు, ఎద్దుల శ్రీనివాసులు రెడ్డి, అక్కుల రెడ్డి భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, మెట్టుకూరు సుబ్బారెడ్డి, బట్రెడ్డి నాగేంద్ర రెడ్డి, గుండు బోయిన ఈశ్వరయ్య, గుండు బోయిన వెంకటరమణ, గుండు బోయిన కృష్ణయ్య, పెరుమాళ్ళ పెంచలయ్య, నరసింహారెడ్డి, కేత రవీంద్రారెడ్డి, సిద్ధంరెడ్డి పెంచల్‌రెడ్డి, పాల రామిరెడ్డి, హరీష్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవి కృప సూచించారు. మంగళవారం దోమలు పెరుగుదల- వాటి మూలంగా కలిగే జబ్బులపై అవగాహన కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించింది. ఎక్కువగా ఉండటం వల్ల వాటి మూలాన కీటక జనిత వ్యాధులైన డెంగు, చికెన్ గున్యా, మెదడువాపు, మలేరియా, ఫైలేరియా వంటి జబ్బులు వ్యాపిస్తాయని మెడికల్ ఆఫీసర్ అన్నారు. దోమల వలన వచ్చే మలేరియా, డెంగు డెంగ్యూ జ్వరాల వలన ప్రాణాపాయం ఉంటుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ ఎవరికివారు ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవలసిన బాధ్యత కలిగి ఉండాలని మెడికల్ ఆఫీసర్ అన్నారు దోమలు పుట్టి పెరిగే నివాస స్థావరాలను గుర్తించి పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని సూచించారు. జూన్ నెలను మలేరియా మాసోత్సవముగా, అలాగే ఈ జులై నెలను డెంగ్యూ మాసోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. జ్వరాలు వాటి వల్ల వచ్చే దుష్పరిణామాలను అరికట్టేందుకు అనేక ముందు జాగ్రత్త చర్యలను వైద్య ఆరోగ్య శాఖ చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలల్లోనూ విద్యార్థులకు దోమలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామాలలోని పరిసర ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమైందన్నారు. దోమతెరలు వాడటం, దోమల నివారణ చర్యలు చేపట్టడం చాలా అవసరం అని తెలియజేశారు. నివాస ప్రాంతాల మధ్యలో ఉన్నటువంటి నీటిమడుగులను గుర్తించి వాటిలో దోమలు పెరగకుండా ఉండేందుకు గాను గంబూసియా చేప పిల్లలను వదిలే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముత్తుకూరు ఎరుకల కాలనీ, గురుకుల పాఠశాల వెనుక ప్రాంతం, నారికేళ్లపల్లి వద్దగల నీటి మడుగులలో ఈ గంబూసియా చేప పిల్లలు వదిలామన్నారు. దోమలు వృద్ధి దశలోని లార్వాలను, ప్యూపలను ఎప్పటికప్పుడు గుర్తించి తినివేయడం ఈ గంబూసియా చేపలకు సాధ్యమన్నారు. ఈ కారణంగా దోమల పెరుగుదలను ప్రాథమిక స్థాయిలోనే అరికట్టేందుకు వీలు పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్ఓ. షుక్కూరు, హెచ్‌వి నిర్మలమ్మ, ఆరోగ్య సహాయకులు బాలకృష్ణ, కళ్యాణ్ కుమార్, రాజగోపాల్ నాయుడు, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# అక్రమఅరెస్టులకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జిలతో నిరసన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి నేతలు, ప్రజాప్రతినిధులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆత్మకూరులో మంగళవారం వైసిపి నేతలు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో వారు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్రంలో వైసిపి నాయకులను టార్గెట్ చేస్తూ నిరాధార ఆరోపణలతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అక్రమంగా అరెస్ట్‌లు చేస్తున్నారని వారు ఈ విధానాలను తీవ్రంగా ఖండించారు. మన జిల్లాలో తమ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని, తమ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేశారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలను ఎత్తిచూపుతున్న నేతలను అక్రమంగా అరెస్ట్‌చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు , మాజీ జెడ్పిటిసి మెంబర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైసిపి మున్సిపల్



విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు కల్పనారెడ్డి, హేమలత, రహీమ్, కలామ్, ఇందూరు సురేంద్రరెడ్డి, బాలచెన్నయ్య, చిల్లూరు వెంకటేశ్వర్లు, ఆంధ్రా సుబ్బారెడ్డి, జమ్ము, కొలనుకుదురు అశోక్‌రెడ్డి, కొండా చిన్నవెంకటేశ్వర్లు, తోడేటి మణి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతో పాటు విలువలు నేర్పించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు విలువలు నేర్పించాలని ఎంఈఓ 2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సులభరీతిలో విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వాలంటీనాజ్యోతి పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ఈ ఏడాది సెప్టెంబర్ 13న జిల్లా వ్యాప్తంగా జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ, తదితర అంశాలపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం, వివిధ శాఖల అధికారుల సహకారం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. జిల్లా కోర్టు హాల్లో జరిగిన ఈ సమావేశానికి మూడో అదనపు జిల్లా జడ్జి ఎల్.తేజోవతి, జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వై ఓ నందన్, జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ మహమూద్, కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ శ్రీనివాస్, ఎక్సైజ్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్స్, విద్యుత్ శాఖ అధికారులు, నెల్లూరు బార్ అసోసియేషన్ వైస్ చైర్మన్ జల్లి పద్మాకర్, నెల్లూరు మున్సిపాలిటీ లీగల్ అడ్వైజర్ సీనియర్ న్యాయవాది వి.రంగారావు తదితరులు హాజరయ్యారు. ఈసారి లోక్ అదాలత్ కార్యక్రమంలో భారీ ఎత్తున కేసులు పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు.

# ఏడీఏగా లక్ష్మీ మాధవి బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ రెగ్యులర్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా జి లక్ష్మీ మాధవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె జిల్లా వనరుల కేంద్రంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌గా పనిచేస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఆమె ఇక్కడ నియమించబడ్డారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, సునీల్, కవిత, మదన్, సుబ్బారెడ్డి రైతుల పాల్గొన్నారు.

# ఫ్లోరోసిస్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తగుజాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఫ్లోరోసిస్ నివారణ అధికారిణి డాక్టర్ దివ్య, గండిపాలెం పీహెచ్‌సి వైద్యాధికారిణి శివకల్పన పేర్కొన్నారు. ఉదయగిరిలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్లోరైడ్ నీటితో పండించిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడతారన్నారు. ఫ్లోరోసిస్ బారిన పడిన వారిలో లక్షణాల గురించి వివరించారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఫ్లోరోసిస్ బారిన పడిన వారిని గుర్తించాలన్నారు. అలాంటి వారికి వైద్య సేవలు అందించి ఫ్లోరోసిస్ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ద్వారా అందించే ఉపకరణాల గురించి వివరించారు. అలాగే అర్లపడియ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫ్లోరోసిస్ అవగాహన కల్పించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. అలాగే ఫ్లోరోసిస్ బాధపడే వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమారి, హెచ్ఈ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూ లేటరల్ ఎంట్రీ గడువు జులై 31 వరకు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు గ్రామంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో లేటరల్ ఎంట్రీ ద్వారా పీజీ కోర్సుల్లో చేరేందుకు గడువును జులై 31 వరకు పొడిగించినట్లు డీఓఏ డైరెక్టర్ డాక్టర్ ఎం.హనుమా రెడ్డి తెలిపారు. హానర్స్ లేదా హానర్స్ విత్ రీసెర్చ్ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు vsu.ac.inను సందర్శించవచ్చునని తెలియజేశారు.

# అబద్ధపు హామీలతో బాబు మోసం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అబద్ధపు హామీలతో ఎన్నికల్లో చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పై వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు ఉన్నారు. అలాంటి నాయకుడిని గద్దె దింపాలని ఉద్దేశంతో రాష్ట్రంలో అధికారమే పరమావధిగా భావించి కూటమి ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పథకాల కంటే ఎక్కువ ఇస్తానని బూటకం పు హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే భయమేస్తుందని బహింగ సభలోనే బాబు ప్రసంగించడం చూస్తే ప్రతి హామీకి తూట్లు పొడిచాడు అన్నది అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం సంక్షేమ అభివృద్ధి ను మరిచి రెడ్బుక్ రాజ్యాంగంలో అమలు చేస్తుందన్నారు. ఎవరైనా కూటమి ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారన్నారు. ఏ ఒక్కరు భయపడాల్సిన పనిలేదని ప్రతి వైఎస్ఆర్సిపి నాయకుడు కార్యకర్త అభిమానులు అధైర్య పడకుండా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చంద్రబాబు మోసాన్ని ఎండగట్టాలన్నారు. ప్రజా చైతన్యంతో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు సుపరిపాలన తొలి అడుగు అంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అంతా బూటకమన్నారు. వైఎస్ఆర్సిపి అధినేత



ఆదేశించిన విధంగా ప్రతి ఒక్కరూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ గురించి ప్రతి గడపకు వెళ్లి వివరించాలన్నారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోకు మ్యానిఫెస్టోకు సంబంధించిన క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌ని కట్ చేసి పంచిపెట్టారు. బాల కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు నాయకులు కార్యకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి నాయకులు మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి గణపవరం రమేష్ రెడ్డిమద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పల్లాల ప్రసాద్ రెడ్డి మద్దూరు చిన్నికృష్ణారెడ్డి రోడ్డ కొండయ్య దేగ వంశీ ఆనంగి శ్రీనివాసులు బయ్యపు రెడ్డి విజయ్ కృష్ణారెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి సూరం వినోద్ రెడ్డి మద్దిరెడ్డి వీరారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ ఆలీ అహ్మద్ మండల తిరుపతి నాయుడు దొంతి రెడ్డి వాసుదేవరెడ్డి చిమిలి రవీందర్ రెడ్డి బొల్లినేని వెంకట సత్యనారాయణ చిమిలి రాజేంద్ర వివిధ పంచాయతీల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కమిటీ సభ్యులందరికీ అభినందనలు : మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నూతన నెల్లూరు జిల్లా బీజేపీ పదాధికారులు జిల్లా కార్యవర్గ సభ్యులుకు బీజేపీ నేత మిడతల రమేష్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అంత్యోదయ లక్ష్యాలను ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధిని ప్రజలకు సమగ్రంగా వివరించాల్సిన బాధ్యత ఈ నూతన కమిటీపై ఉందని రమేష్ తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పేదరిక నిర్మూలనకు లక్షల కోట్ల రూపాయలు మోడీ సర్కార్ ఖర్చు చేసింది. అయితే ఆ క్రెడిట్‌ను కేంద్ర ప్రభుత్వానికి రాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ ఖాతాలో వేసుకుంటూ వచ్చారు. సొమ్ము కేంద్రానిది పథకాలపై బొమ్మలు రాష్ట్రానివి ముద్రించుకుంటూ ఉండటంతో కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో సామాన్యులకు అర్థం కాకుండా వచ్చింది. ఇప్పటికీ అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని మోడీ చిత్రపటాలు ప్రభుత్వ కార్యాలయల లో పెట్టుకునేందుకు అధికారులు తట పటాయిస్తున్నారు. బీజేపీ లక్ష్యాలను ప్రజలకు వివరించడంలో నాయకులు అనేక ప్రయత్నాలు చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు తమకేమీ పట్టనట్లు మౌనంగా ఉండడంతో బీజేపీ ప్రభుత్వం చేసిన సహాయం ప్రజల హృదయాలలోకి వెళ్లడంలో జాప్యం నెలకొంది. కేంద్ర ప్రభుత్వ నిధులు పేదలకు చేరకుండా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు జిల్లా కమిటీ దృష్టి సారించాలని కమిటీకి రమేష్ విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల కోసం సమాజ అభివృద్ధి కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రతి అంశాన్ని నూతన బీజేపీ నెల్లూరు జిల్లా కమిటీ ప్రజలలోకి తీసుకెళ్లి బలమైన ఓటు బ్యాంకును నిర్మించే బాధ్యత వారందరిపై ఉంది. నేటి సమాజంలో ఆంధ్రప్రదేశ్లో బీజేపీ బలమైన శక్తిగా మారేందుకు నూతన కమిటీ శ్రమిస్తుందని ఆశిస్తున్నామని రమేష్ ప్రకటనలో తెలిపారు.

# మెదడు వ్యాధిపట్ల అవగాహన



**వింజమూరు, మేజర్ న్యూస్ :** మెదడు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ మాసిలమని పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మెదుడు జబ్బుల అవగాహన సదస్సును స్థానిక వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ మేధుడు జబ్బులు సాధారణంగా చిన్న పెద్ద స్త్రీ పురుషులు అనే భేదం లేకుండా ఏ వయసు వారికైనా రావచ్చున్నారు. వంశపారపర్యం రక్తసంబంధీకులను పెళ్లి చేసుకోవడం కష్టకాన్పులు పుట్టుకతో పిల్లలు ఏడవక పోవడం కొన్ని రకాల అనారోగ్య కారణాలతో మెదుడు వాపు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. మతిమరుపు జ్ఞాపక శక్తిని కోల్పోవడం ఇలాంటి లక్షణాలు రోగికి కనిపిస్తాయన్నారు అంతేకాకుండా ఆల్కహాలు స్మోకింగ్ బీపీ షుగర్ వలన కూడా రక్తం గడ్డకట్టి పక్షవాతం వచ్చి చూపును కోల్పోయే అవకాశం ఉన్నాయన్నారు మెదడు జబ్బు నివారణకు నేడు వైద్య పరంగా అనేక రకాల చికిత్సలు ఉన్నాయని ముందుగా వ్యాధి లక్షణాలు ఉన్నవారు సరైన పద్ధతిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ సిబ్బంది మల్లికార్జున కీర్తన శాలిని దీన తిరుమలేశు శాంతి సుజిత్ తదితరులు ఉన్నారు.

# పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పెగళ్లపాడు, కంపసముద్రం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలం కలిగి వారి యొక్క పొలం ఖాతా నెంబర్ కి ఆధార్ నెంబరు లింక్ అయిన ప్రతి ఒక్క రైతులు అన్నదాత సుఖీభవకు అర్హులవుతారు. ఖాతాకు ఆధార్ నెంబరు లింకు లేని రైతులు ప్రస్తుతం వారి యొక్క సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా దరఖాస్తు చేసుకుని లింకు అయిన తర్వాత ఆ సచివాలయం విఏఏకి ఇచ్చి అన్నదాత సుఖీభవకి అప్లై చేసుకున్నట్లయితే వారు రైతు అన్నదాత సుఖీభవకు అర్హులు అవుతారు. కావున ఇంకా ఈ విధంగా ప్రస్తుతం లింకు చేసుకుని అన్నదాత సుఖీభవకి అర్హులు కావాలని తెలియజేశారు. ప్రస్తుతం పంటవేసిన ప్రతి ఒక్క రైతులు వారి యొక్క గ్రామ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కవిత, ఫయాజు, సురేఖ, రైతులు హాజరైయ్యారు.

# నారాయణ పాఠశాలలో వన మహోత్సవం




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్థానిక బాలాజీ నగర్ నందు గల నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు మంగళవారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యి విద్యార్థులకు మొక్కల యొక్క విశిష్టతను తెలియజేశారు. మానవాళి జీవనానికి మొక్కలు ఎంతో అవసరం అన్నారు. నానాటికి పెరిగిపోతున్న కాలుష్య కోరల నుండి బయటపడేందుకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. ప్రిన్సిపాల్ వందనా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. మొక్కల నుండి మనుషులకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందుతుందని అలాంటి మొక్కలని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య, వేణురెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా వడ్డే శ్రీనాథ్ ఎంపికపై హర్షం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శిగా వడ్డే శ్రీనాథ్ ఎంపిక పట్ల ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన వడ్డే శ్రీనాథ్ రెడ్డి, పార్టీ పట్ల తన అంకితభావం, శ్రమ, నిబద్ధతతో పార్టీ పదవుల్లో వరుసగా ఎదుగుతూ, తాజాగా నెల్లూరు జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమితులయ్యారు. శ్రీనాథ్ రెడ్డి గతంలో జలదంకి మండల బీజేవైఎం అధ్యక్షుడిగా, ఉదయగిరి నియోజకవర్గ బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్‌గా, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యునిగా, రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పలు బాధ్యతలు నిర్వహించారు. పార్టీలో విశ్వసనీయత, కృషికి గుర్తింపుగా ఆయనకు నూతన పదవి లభించిందని పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకొని ఒక కార్యకర్తగా ప్రారంభించిన ప్రయాణాన్ని ఈరోజు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చిన పార్టీకి, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నూతన బాధ్యతను గౌరవంగా స్వీకరించి, ప్రజలకోసం, పార్టీ విజయంపై కేంద్రీకరించి మరింత ఉత్సాహంతో సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని వడ్డే శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# బ్రాందీ షాపులో చోరీ




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరులోని కోటూరుపాడు రోడ్డులో గల బ్రాందీ షాపులో సోమవారం రాత్రి దొంగలు పడ్డారు. సోమవారం పది గంటలకు షాపు ముగించుకొని తాళాలు వేసి మంగళవారం ఉదయం షాపు దగ్గరకు వెళ్లి చూడగా తాళాలు పగలగొట్టి 5 కేసుల మద్యం చోరికి గురైనట్లు గుర్తించిన షాపులో పని చేసే వ్యక్తి బ్రాందీ షాపు యజమానికి ఫోన్‌లో తెలపడంతో సమాచారాన్ని పోలీసులుకి ఫిర్యాదు చేశారు. సోమవారం అర్ధ రాత్రి దాటాక చోరీ జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సుందరీ కరణంగా కావలి తహసిల్దార్ కార్యాలయం



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణం తహసిల్దార్ కార్యాలయం, కార్యాలయ ఆవరణలోనే సబ్ రిజిస్టర్ ఆఫీస్, రూరల్ పోలీస్ స్టేషన్ ఆ ప్రక్కనే కావలి కారాగారం ఉంది. కావలి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సుమారు రోజుకి కొన్ని వందల మంది ఈ ప్రాంగణంలోకి వస్తూ పోతుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు అయితే ఏదో ఒక పనిమీద తాసిల్దార్ కార్యాలయానికి రిజిస్టర్ ఆఫీస్ కి ప్రజలు పోలీస్ స్టేషన్‌కి అనేక మంది వివిధ పనుల మీద రావడం జరుగుతుంది. గతంలో ఉన్న తహసల్దార్ కార్యాలయం ఏ విధంగా ఉందో ప్రస్తుతం ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన తహసిల్దార్‌గా శ్రవణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి వర్షం వస్తే ఈ కార్యాలయానికి గొడుగు పట్టాల్సిందే ఎందుకంటే లోపల చినుకుపడ్డ వర్షపు నీరు కార్యాలయం మొత్తం నీటితో నిండిపోతుంది. అటువంటిది ఈ కార్యాలయానికి బాధ్యతలు తీసుకున్న

- ఆహ్లాదకరంగా మొక్కలు నిరంతరం త్రాగునీరు సౌకర్యం
- ప్రజల మన్ననలు పొందుతున్న కావలి తహసిల్దార్ శ్రావణ్ కుమార్

తహసిల్దార్ శ్రావణ్ కుమార్ కార్యాల ప్రాంగణంపై కప్పుని పూర్తిగా వర్షం రాకుండా, చినుకులు పడినప్పటికీ కార్యాలయంలో రాకుండా ప్లాస్టిక్ కప్పుతో చుట్టూ కప్పడం జరిగింది. అలాగే ఎన్నో సంవత్సరాల నుంచి ఎంతోమంది ఎంతోమంది ఎమ్మార్వోలు మారుతున్నప్పటికీ కార్యాలయం ముందు ఉన్న బావిని ఎవరు పట్టించుకోలేదు అటువంటిది తను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని బావిలో ఉన్న పూడికను మొత్తం తీసివేసి శుభ్రంగాబ్లీచింగ్తో కడిగి నీటిని శుద్ధి చేయడం జరిగింది. అలాగే అ బావి చుట్టుపక్క ఫెన్సింగ్ వేసి ఆవరణలో చెట్లు, పూల మొక్కలు నాటి అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతంలో నుంచి వచ్చే ప్రజలకు నిరంతరము త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడం కూడా విశేషం. అలాగే తాసిల్దారి కార్యాలయంలో మరుగుదొడ్లకు మహిళా ఉద్యోగులు చాలా ఇబ్బందికరంగా తయారైంది. అది గ్రహించిన తహసిల్దార్ మరుగుదొడ్లను ఆ ప్రాంతంలోనే నూతనంగా నిర్మించి ప్రజలందరి చేత, తను పనిచేస్తున్న కార్యాలయం సిబ్బంది చేత తన మంచితనాన్ని నిరూపించుకున్నారు. అలాగే కావలి నియోజకవర్గం ప్రజలు ఎంతో సంతోషంగా దాహం అయినప్పుడు త్రాగునీరు త్రాగి అక్కడ కొద్దిసేపు సేద తీర్చుకోవడం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతో హాయిగా ఉంటూ ఇలాంటి ఎమ్మార్వో ఇంకా ఉన్నారా.. అని ఆయన్ని ఎంతగానో ప్రజలు అభినందిస్తున్నారు. అంతేకాకుండా ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేస్తున్న మహిళలు, సిబ్బంది కూడా ఎంతో మంచి స్నేహ పూర్వకంగా మెలుగుతూ



తహసిల్దార్ దగ్గరకు వచ్చిన ప్రతి ఫిర్యాదుదారునికి సమస్యను ఏదో తెలుసుకొని సహాయం చేయాలని ఉద్దేశంతో వారికి ఆ సమస్య ఏ విధంగా పరిష్కరించాలో తెలుసుకొని అవసరమైతే ఉన్నత అధికారులకు ఫోన్ చేసి వారి పరిమిషన్ తీసుకొని వచ్చిన ఫిర్యాదుదారునికి సకాలంలో సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం కూడా విశేషం. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఆదాయం, కుల ధ్రువీకరణ ఇతర సర్టిఫికెట్లు కూడా ఎక్కడ ఆలస్యం కాకుండా త్వరగా ఆ సర్టిఫికెట్లను సకాలంలో విద్యార్థిని, విద్యార్థులకు అందించేందుకు తోడ్పాటును అందిస్తున్నారు. కావలి పట్టడానికి ఒక మంచి తహసిల్దార్ రావడం ప్రజలకు గ్రామీణ ప్రాంతాల వారికి ఎంతో సంతోషంతో ఉన్నట్లు సమాచారం. అలాగే కావలి తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌ను కావలి పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు స్వచ్ఛంద సేవ సంస్థలు, అభినందించడం విశేషం.

## ప్రతి మహిళ ఫోన్లో శక్తి యాప్ ఉండాలి : ఇన్‌చార్జ్ ఎస్పీ దామోదర్

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : ఆపద సమయంలో పోలీసు వారి తక్షణపు సహాయం పొందుటకు,మహిళల రక్షణ కవచం 'శక్తి' యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని నెల్లూరుజిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ దామోదర్ తెలియచేశారు. జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, సైబర్ మోసాల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి విద్యార్థులకు నెల్లూరు పోలీసులు మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వివిధ పాఠశాలల్లో, ఇతర ప్రదేశాల్లో విస్తృతంగా ప్రజలకు, మహిళలకు, గృహిణులకు, విద్యార్థులకు, శక్తి యాప్ ఆవశ్యకత గురించి



అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మొబైల్‌లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, చట్టాలు, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930, ఈగల్ సెల్-1972 మొదలగు అంశాలపై నెల్లూరు పోలీస్, శక్తి బృందాలు జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఆయన తెలియజేశారు.

## కుల్లూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



కలువాయి, మేజర్‌న్యూస్ : మండలంలోని కుల్లూరు-1, కుల్లూరు-2 రైతుసేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారిణి చల్లా కళారాణి పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌లో పంట వేసిన రైతులు తప్పని సరిగా పంట నమోదు చేపించుకోవాలని తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం ప్రతి రైతు లబ్ధిపడేలా చూసుకోవాలని దానికి అవసరమైన ఆధార్ లేదా వన్ బీ లింక్స్ చేసుకోవాలని సూచించారు. గ్రీవెన్స్ కు చివరి రోజు కావున రైతులు అందరు అర్హత పొందేలా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ అధికారి కుల్లూరు గ్రామములో కొందరి రైతుల పొలాలను పరిశీలించడం జరిగింది. మండలంలో యూరియా కొరత లేదని అవసరమైన రైతులు రైతుసేవా కేంద్రాలను సంప్రదించాలని ఈ సందర్భంగా రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుల్లూరు-1 అగ్రికల్చర్ అసిస్టెంట్ వడ్లపల్లి నాగేంద్ర కుల్లూరు-2 అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.యశోద గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : రూరల్ మండలంలోని కొండ్లపూడి, దేవరపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారిని పి.సత్యవాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.నర్సోజిరావు నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి, నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారిని పి.సత్యవాణి మాట్లాడుతూ.. రైతులు రసాయనిక ఎరువులు తక్కువగా వాడుకోవాలని తెలియజేశారు. అలాగే యూరియాను ఎకరాకు మూడు బస్తాల కంటే ఎక్కువ వాడరాదని తెలిపారు. అలాగే ఒక దఫా యూరియాను తగ్గించి నానో యూరియాను పిచికారి చేసుకున యడల రైతులకు ఖర్చు తగ్గి అధిక దిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు. అలాగే ఇఫ్కో కంపెనీ మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... నానో యూరియా గురించి, నానో డిఏపి గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సోజిరావు మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ ఎవరికైనా అర్హత లిస్టులో లేని ఎడల గ్రామ సచివాలయంలో తెలుపవలసినదిగా కోరారు. అలాగే సహా వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి మాట్లాడుతూ.. రైతులు విధిగా పచ్చిరొట్ట ఎరువులు వాడుకోవాలని తెలియజేయడం జరిగింది. అనంతరం నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ మాట్లాడుతూ.. పంట వేసిన ప్రతి రైతు ఈ పంట చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ఈ పంట నమోదు చేయించుకోని యెడల ప్రభుత్వం నుంచి వచ్చు అన్ని పథకాలకు వర్తించవని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ బానోతు శ్రీనివాసులు, విఏఏలు పుష్పలత, అనూష, రైతులు విజయ్ కుమార్, సునీల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శేషయ్య పార్థివ దేహానికి నివాళి : ఎమ్మెల్సీ



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు బాలాజీ నగర్‌లో 16వ డివిజన్ వైసీపీ నాయకులు గంగపట్నం అశోక్ తండ్రి శేషయ్య పార్థివ దేహానికి మంగళవారం వైఎస్‌ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. శేషయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్‌రెడ్డి భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనం ధైర్యం కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.

# కూటమి మోసాలను ఎండగడతాం

## బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటిని ప్రజల్లో వివరిస్తాం : వైసీపీ నేతలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు చేసిన మోసాలను ప్రజల్లో ఎండగడతామని, గడపగడప ఎక్కి ప్రజలకు బాబుష్యూరిటి–మోసం గ్యారంటి అనే అంశాన్ని ప్రజలకు వివరిస్తామని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని వైసిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. వారందరికి బాబుష్యూరిటి–మోసం గ్యారంటి, రీకాల్‌బాబుమ్యానిఫెస్టో కార్యక్రమం, ఇంటింటికికెళ్ళి ప్రజలకు వివరించే కార్యక్రమం గురించి వివరించి అందరూ తప్పకుండా ఈకార్యక్రమం నిర్వహించాలని కోరారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.

పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు తదితరులు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు మోసం చేశారని, ఎన్నికలసమయంలో అనేకానేక హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంపొందారని, అనంతరం ఆహా మీలను అమలుచేయడం లేదని విమర్శించారు. చంరదబాబు, లోకేష్‌లు కక్షపూరితపాలన సాగిస్తున్నారని, రెడ్‌బుక్‌రాజ్యాంగం అమలు చేస్తున్నారని, తమ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను అక్రమంగా కేసులు బనాయించి అరెస్ట్ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో లిక్కర్‌స్కామ్ లేనేలేదని, అయినా తమ నాయకులను అరెస్ట్‌చేసి వేధిస్తున్నారని, బాబు హయాంలోనే లిక్కర్‌స్కామ్ జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎంపి మిథున్‌రెడ్డి అక్రమఅరెస్ట్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు. రాకాల్ చంద్ర బాబు మ్యానిఫెస్టో అనే తమ పార్టీ అధిష్టానం నిర్ణయించిన కార్యక్రమం ద్వారా ప్రజలకు చంద్రబాబు మోసాలను వివరింస్తామని, ఇంటింటికి పర్యటిస్తామని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు.

జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య మాట్లాడుతూ తమ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో బాబుష్యూరటి, మోసం గ్యారంటి, రీకాల్‌బాబు మ్యానిఫెస్టో కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఏ హామీని అమలుచేయలేదన్నారు. అదేమంటే ఖజానా ఖాళీ అంటున్నారని, హామీలిచ్చే సమయంలో తెలియదా అని ఆయన ప్రశ్నించారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో సచివాలయవ్యవస్థ తెచ్చారని, లక్షలాదిమందికి ఉద్యోగావశాలు లబించాయని, ప్రజలకు సేవలు తమముంగిటకు వచ్చాయని, గ్రామాల్లో నాడు సచివాలయాలు, ఆర్‌బికెలు ఏర్పాటుచేశారని ఆయన పేర్కొన్నారు.



అందరికీ కార్పోరేట్ వైద్యంఅందించే ఆరోగ్యశ్రీ, అందరికీ కార్పోరేట్ విద్య అంధించే ఫీజ్‌రీయంబర్స్‌మెంట్, 104, 108 అంబులెన్స్‌లు , గ్రామీణ వైద్యశాలల కార్యక్రమం తదితరాలను అమలుచేశారని, అన్నివర్గాలకు దాదాపు 3లక్షలకోట్ల రూపాయలతో సంక్షేమఫలాలను అన్నివర్గాల ప్రజలకు అందించారని, 14సంవత్సరాల అనుభవం అంటున్న చంద్రబాబు రూపొందించిన ఏదేని ఒక పథకం ఉందా అని డాక్టర్ చిల్లూరు ప్రశ్నించారు. హామీలు అమలుచేయకుండా రెడ్‌బుక్‌రాజ్యాంగం అమలు చేస్తూ డైవర్షన్‌పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. శుష్కవాగ్ధానాలు,శూన్యహస్తాలుగా కూటమి పాలన సాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 1.7వేలకోట్ల రూపాయలు అప్పులు చేశారని ఆయన పేర్కొన్నారు. తాము ఇంటింటికెళ్ళి ఈవివరాలను ప్రజలకు వివరిస్తామని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు.

వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి నేతలు మోసపూరితవాగ్ధానాలతో అధికారంలోకి వచ్చారని, కానీ ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు జరిగితే అక్రమాలు,అవినీతికి తావు ఉంటుందా, ఇది విడ్డూరం కాదా అని ఆయన ప్రశ్నించారు. కానీ లిక్కర్‌స్కామ్ అంటూ తమ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, పలు ఆరోపణలతో ఎలాంటి ఆధారాలు లేకున్నా తమ పార్టీ నాయకులను అరెస్ట్ చేస్తున్నారని, రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా విమర్శించారు. ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వైసిపి నాయకులు కల్పనారెడ్డి, హేమలత, రహీమ్, కలామ్, ఇందూరు సురేంద్రరెడ్డి, బాలచెన్నయ్య, చిల్లూరు వెంకటేశ్వర్లు, అంద్రా సుబ్బారెడ్డి, జమ్రు, కొలనుకుదురు అశోక్‌రెడ్డి, కొండా చిన్నవెంకటేశ్వర్లు, తోడేటి మణి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిక్కవరప్పాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని తిక్కవరప్పాడు గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కష్టమైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలను తక్షణమే ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసెల్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## డిప్యూటీ ఎంపీడీవోలకు ఎంపీడీవోలుగా బాధ్యతలు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా ఉన్న ఎం.సాయి ప్రసాద్‌కు సీతారాంపురం ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా నియమిస్తూ జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వింజమూరు ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా ఉన్న జి.గోపి శ్రీనివాస్‌కు వరికుంటపాడు ఇన్ చార్జి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## బదిలీ అయినా సచివాలయ ఉద్యోగులకు సన్మానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి సచివాలయంలో వివిధ హెదాల్లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర మండలాలకు బదిలీ అయిన ఉద్యోగులకు సచివాలయంలో మంగళవారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం శకునాలపల్లి, పుల్లాయిపల్లి సర్పంచులు కే వెంకటేశ్వర్ రెడ్డి, కె.శ్యామలాదేవి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరగ్గా ముఖ్య అతిథిగా ఎంపీడీవో అప్పాజీ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధా రణమన్నారు. సచివాలయ ఉద్యోగులు ఎక్కడ పనిచేసిన ఆ సచివాలయానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వారి సేవలను కొని యాడి, శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో సచివాలయ డిడిఓ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## భాజపా సోషల్ మీడియా కన్వీనర్‌గా సన్నారెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా నేలటూరు గ్రామానికి చెందిన సన్నారెడ్డి సాయికుమార్ నియామకం కావడం జరిగింది. తనను జిల్లా పార్టీ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి నియామకం చేసినట్లు నూతన కన్వీనర్ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కన్వీనర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తామని కన్వీనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో జిల్లా పార్టీ అధ్యక్షులకుకృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌ను సన్మానించిన సుధీర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన సందర్భంగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొణిదల సుధీర్ ఆధ్వర్యంలో మంగళవారం 50 డివిజన్ నాయకులు కార్యకర్తలు చంద్రశేఖర్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రశేఖర్ రెడ్డిని ఏ పదవివరించిన ఆ పదవికి వన్నెతెచ్చే నాయకుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వారు కొనియాడారు. భవిష్యత్తులో నెల్లూరు నగర నియోజకవర్గ శాసన సభ్యులుగా చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలకు మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీని అభినందించిన యువజన విభాగం నేతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియమించిన సందర్భంగా మంగళవారం యువజన విభాగం నేతలు యనమల చంద్రారెడ్డి పర్వతరెడ్డి లోకేష్ రెడ్డి వారి యువత చంద్రశేఖర్ రెడ్డి సత్కరించి అభినందనలు తెలియజేశారు. చంద్రశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం లో రాజేష్, పవన్, భవదీశ్, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## మూలస్థానేశ్వరునికి ప్రదోషకాల అభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ములాపేట లో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం నాడు త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో శ్రీ మూలస్థానేశ్వర స్వామికి, స్వామికి అభిముఖంగా ఉన్న నందిస్వరునికి విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు విశేషముగా తరలి వచ్చారు. అనంతరం రాత్రి నంది మీద స్వామి అమ్మవార్ల పల్లకి సేవ జరిపారు. ఈ వేడుకను ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఆద్వర్యంలో ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు.

# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం పదిలం

- పోతిరెడ్డిపాలెంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్‌లో మంత్రి భరత్, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
- ప్రతి ఇంటా సంతోషం.. ప్రభుత్వ పథకాల అమలుపై హర్షం
- రాష్ట్రంలో ఏడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు
- రూ.1.50 కోట్లతో నిర్మించిన రహదారి ప్రారంభోత్సవం
- ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రశాంతమ్మ భేష్
- అసెంబ్లీ సమావేశాల్లో కోవూరు సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కారం చూపుతున్నారు
- సమస్యలపై పోరాడే నాయకులు ఉండటం మీ అదృష్టం
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్
- సుపరిపాలన సాధన సీఎం చంద్రబాబుకే సాధ్యం
- ప్రతి ఇంటా సంతోషం నింపారు..
- ఆర్థికంగా ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు
- కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం పదిలంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏడాది కాలంలో చేసిన మంచిని వివరించేందుకు ప్రజల మధ్యకు వచ్చినట్లు ఆయన వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంకు వచ్చిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌కి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా పోతిరెడ్డిపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం.. రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన పోతిరెడ్డిపాలెం బ్రాంచ్ రోడ్డు, పోతిరెడ్డిపాలెం నుంచి గిరిజన తిప్ప వెళ్లే రోడ్లను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి మంత్రి భరత్ ప్రారంభించారు. అనంతరం పోతిరెడ్డిపాలెం గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్లకు ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు. పోతిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీవాణి కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, మంత్రి భరత్‌లకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ.. ఆప్యాయంగా పలకరించారు. సుపరిపాలన కరపత్రాలు అందించి ఏడాదికాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న వారి కళ్లలో సంతోషం చూశారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో సంతోషంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని నేతలు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గ సమస్యలే పరిష్కారంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పని చేస్తున్నారని, ఆ విషయాన్ని తాము ప్రత్యక్ష్యంగా చూస్తున్నామన్నారు. ఎప్పుడు ఎక్కడ పలకరించినా.. ప్రజా సమస్యలనే ప్రస్తావిస్తుంటారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పనితీరును ఆయన కొనియాడారు. గత పాలనలో అధ్వానంగా మారిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గారు గాడిన పెడుతున్నారన్నారు. ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని, ఇటీవల ప్రశాంతమ్మను అసభ్య పదజాలంలో మాట్లాడిన తీరును ఆయన తప్పుబట్టారు. సీఎం చంద్రబాబు ఒక విజన్‌తో పాలన సాగిస్తున్నారని, ఆయన విజన్‌కు నేటి హైదరాబాద్ నిదర్శనమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వాలు అత్యవసరమని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వమే రావాలన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇది చంద్రబాబు నాయుడు బ్రాండ్ అని చెప్పారు. ఇది పనిచేసే ప్రభుత్వమని, ఎంజాయ్ చేసే ప్రభుత్వం కాదన్నారు. ఈ రాష్ట్రానికి ఉన్న సీఎం మరే రాష్ట్రానికి లేరని, అందుకే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయనే మన సీఎం అన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇఫ్కో కిసాన్ సెజ్ వివరాలపై ఆరా తీస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని మొదలు పెట్టిన 20 రోజుల్లోనే లక్ష ఇళ్లను పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో తమను భారీ మెజారిటీలతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో ఇవ్వగలిగిన ఒక గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి మీ వద్దకు పంపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి నేడు ప్రజాక్షేత్రంలో ధైర్యంగా తిరుగుతున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం వరకు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్థం అయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు తన పాలనానుభవంతో గాడిన పెడుతున్నారన్నారు. 1వ తేదీనే పింఛను, దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, వేట నిషేధ సమయంలో మత్స్యకార సేవ కింద 20 వేల ఆర్థిక సహాయం వంటి అన్ని పథకాలు అమలు చేశారన్నారు. ఈ సందర్భంగా కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు, ఇఫ్కో కిసాన్ సెజ్, మిథాని పరిశ్రమల స్థాపన విషయాన్ని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. కోవూరు నియోజకవర్గంలో నైపుణ్యమున్న యువతకు కొదవ లేదని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కిసాన్ సెజ్, మిథాని పరిశ్రమలు స్థాపిస్తే వేలాదిమందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా కోవూరు నాయకులు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, జొన్నవాడ ఆలయ సేవా కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ నాగరాజు, కోవూరు ఎంపీపీ తుమ్మల పార్వతి, టిడిపి కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చి అర్బన్ రూరల్ టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్ టిడిపి నాయకులు ఇంత మల్లారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులపై విధిస్తున్న ఈ చలానాలు.. అధిక పెనాల్టీలను రద్దు చేయాలి




నెల్లూరు, మేజర్‌న్యూస్ : జిల్లా ఆటో కార్మిక సంఘం నెల్లూరు నగర తొమ్మిదవ మహాసభ అపోలో హాస్పిటల్ ఎదురుగానున్న డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగాయి. ఈ మహాసభలకు సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, రాజా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వాహన మిత్ర పథకం ద్వారా 15 వేలు ఇస్తానన్న వాగ్దానం ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఆటోలకి కూడా టోల్గేట్లు విధించి డబ్బు వసూలు చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య అని, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఆటో ట్రాన్స్‌ఫోర్టు కార్మికులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21, భారత న్యాయ సంహిత 106/(1)(2) సెక్షన్లను రద్దు చేయాలని, ఆర్టిఏ ఆఫీసులో వాహనాలకు ఫిట్నెస్, అన్ని రకాల సేవలపై 100 శాతం ఫీజులు పెంచి కార్మికుల నడ్డి విరుస్తుందన్నారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో ఆటోలకి ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానాన్ని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించి సెన్సార్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా దీన్ని అమలు చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని, ఇది సరైన పద్ధతి కాదని, ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పరాదని, ఇది ప్రభుత్వ ఆర్టిఏ అధికారుల పర్యవేక్షణలోనే జరగాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు అత్తిమూరు శ్రీనివాసులు, నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సంఘటితంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని, ఆటో కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులపై విధిస్తున్న పోలీసు ఈ చలనాలు, అలాగే ఆఫీస్ ద్వారా వస్తున్న ఫైన్లను రద్దు చేయాలని, నగరంలో ఆటో కార్మికులకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, సిఐటియు ఎల్లవేళలా ఆటో కార్మికులకి అండగా ఉంటుందని తెలియచేశారు. మహాసభల అనంతరం 31 మందితో నూతన నగర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్.రవీంద్ర, స్వర్ణ బాబురావు, ట్రెజరర్‌గా సిహెచ్ నివాస్‌లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. 11 మంది ఆఫీస్ బ్యారర్స్, 20 మంది నగర కమిటీ సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకోగా.. ఈ నగర కమిటీకి గౌరవాధ్యక్షులుగా నాగేశ్వర రావును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ కాయం శ్రీనివాసులు, మూలం ప్రసాద్, బి రాంబాబు, పి సుధాకర్, ఆటో జిల్లా కమిటీ సభ్యులు దయాసాగర్, నగరంలోని అన్ని స్టాండ్‌ల నుండి ఆటో కార్మికులు 300 మంది పాల్గొని మహాసభను జయప్రదం చేశారు.

## వీపీఆర్ నివాసానికి విచ్చేసిన మంత్రి టీజీ భరత్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసానికి విచ్చేసిన రాష్ట పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి భరత్‌కు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘనస్వాగతం పలికి పుష్పగుచ్ఛంతో చిరు సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఇంట అల్పాహారం స్వీకరించిన మంత్రి భరత్.. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో స్థానిక రాజకీయాలు, నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు అనుకూలతలపై చర్చించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ దంపతులు మంత్రి భరత్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు.

# సచివాలయాల సేవలను సకాలంలో అందించండి

## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల ద్వారా అందిస్తున్న పౌర సేవలను నిర్దేశించిన సమయంలోపు ప్రజలకు అందజేయాలని కమిషనర్ వైఓ నందన్ వార్డు సచి వాలయ కార్యదర్శులను ఆదేశించారు. అడ్మిన్, రెవెన్యూ కార్యదర్శులతో కమిషనర్ నందన్, నెల్లూరు ఆర్డీవో అనూష సమీక్ష సమావేశాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ నందన్ మాట్లాడుతూ.. సచివాలయ కార్యదర్శులు అందరూ సమయ పాలన పాటించాలని సూచించారు. నిర్దేశించిన జాబ్‌చార్ట్ విధులను క్రమం తప్పకుండా పాటించాలని, విధులలో అలసత్వం ప్రదర్శించరాదని తెలియజేశారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు స్థానికంగా అందించాల్సిన మౌలిక వసతులు ఇతర అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు విధిగా బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న సమస్యలను నిర్దేశించిన గడువులోపు శాశ్వతంగా పరిష్కారం అందించి, సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని కమిషనర్ సూచించారు. రేషన్ కార్డులకు సంబంధించిన ఈకేవైసీ విధానాన్ని అన్ని సచివాలయాలలో పూర్తిచేసి, తల్లికి వందనం పథకం అర్హులను గుర్తించాలని కమిషనర్ ఆదేశించారు. ఖాళీ స్థలాల పన్నులను విధించేందుకు స్థానిక రెవెన్యూ కార్యదర్శి, అడ్మిన్ కార్యదర్శితో సమన్వయం చేసుకొని పన్ను వసూలు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రూరల్ తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, నెల్లూరు రూరల్ డిప్యూటీ తాసిల్దార్ నాజర్, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గొల్లకందుకూరులో రెవెన్యూ సదస్సు కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని గొల్లకందుకూరు గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని తెలియజేయడం జరిగింది. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే 9 రోజులపాటు ఏకధాటిగా నెల్లూరు రూరల్‌లో 18 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు రోజుకి 2 గ్రామాలు చొప్పున ఉదయం ఒక గ్రామం మధ్యాహ్నం ఒక గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నెల్లూరు రూరల్ మండల తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సును సద్వినియోగం చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాసర్, రూరల్ ఆర్ఐ శివ, సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే మండల కార్యాలయం ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బెల్లంకొండ దొరసానమ్మ, జడ్పీ కో- ఆప్షన్ నెంబర్ అల్లాబక్షు, మండల కో- ఆప్షన్ నెంబర్ మీరామోహిద్దీన్, టిడిపి నాయకులు దయాకర్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పెంచాల నారాయణ, సిద్ధారెడ్డి శ్రీనివాసులురెడ్డి, వినుకోటి వేమయ్య గ్రామ రెవెన్యూ అధికారి కార్తీక్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులుగా కాసా శ్రీనివాసులు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులుగా కాసా శ్రీనివాసులు అను నన్ను ఎన్నుకోవడానికి సహకరించిన ఆర్ఎస్ఎస్ పెద్దలకు, ఎన్నుకున్న నెల్లూరు జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశధర్ రెడ్డికి, రాష్ట్ర నాయకులకు మనస్సు పూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడిన నన్ను చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బూదారపు బాలాజీ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెంలోని మా స్వగృహం నందు శాలువా కప్పి పూలమాలవేసి అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు. చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బూదరపు బాలాజీ మాట్లాడుతూ.. చిన్నతనం నుండి నమ్ముకున్న సిద్ధాంతం కోసం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నటువంటి కాసా శ్రీనివాసుని జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందాయకమన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు మాట్లాడుతూ.. నేను రాష్ట్రీయ సేవక్ సంఘ్‌లో పనిచేసే విద్యార్థి దశలో ఏబీవీపీలో ఎన్నో పోరాటాలు చేసి, భారతీయ జనతా పార్టీలో వార్డు కమిటీ మెంబర్‌గా, వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శిగా, వార్డు కమిటీ అధ్యక్షులుగా, నగర ప్రధాన కార్యదర్శిగా, నగర అధ్యక్షులుగా, మండల ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా రెండుసార్లు పనిచేసే ఇప్పుడు నన్ను జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజా సేవ చేస్తూ పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ క్రమశిక్షణగల కార్యకర్తగా పనిచేశాను. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బూత్ కమిటీలు బలోపితం చేస్తూ రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం ఉధృతం చేస్తూ బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో కలిపి భారతీయ జనతా పార్టీ సత్తా చూపించే విధంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం బిజెపి అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, చేనేత ఐక్యవేదిక సభ్యులు సోమ గోపాలు,చంద్ర, చిలక వెంకటేశ్వర్లు, బైన మాధవయ్య, ఇష్టం శెట్టి సుబ్బయ్య మరి కొందరు పాల్గొన్నారు పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాకసిరి ఫణిరాజు





**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ జిల్లా కార్యవర్గాన్ని పూర్తి స్థాయిలో జిల్లా అధ్యక్షుడు వంశీదర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాకసిరి ఫణిరాజు నియమితులు అయ్యారు. యాకసిరి దశాబ్దాల కాలంగా నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ వివిధ భాధ్యతలు నిర్వహించారు. ఏబీవీపీ నగర అధ్యక్షులుగా, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, యువమోర్చా రాష్ట్ర కార్యదర్శిగా, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా, జిల్లాపార్టీ జిల్లా కార్యదర్శి అనే ఉన్నత బాధ్యతలులో పనిచేసి నేడు భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కీలకమైన బాధ్యతలో యాకసిరి ఫణిరాజు నియమితులవడం పట్ల అయన అభిమానులు పలువులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఆయనను వ్యక్తితంగా కలసి పుష్ప గుచ్చాలు అందచేసి శాలువాలతో సత్కరించారు.

## సచివాలయం సిబ్బందికి ఘన సన్మానం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కోవూరుపల్లి సచివాలయ సిబ్బంది మహిళా పోలీస్ కె.మౌనిక, అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.సుధీర్, ఏఎన్ఎం డి.అనిత, సర్వేయర్ అసిస్టెంట్ కె.సురేష్, కార్యాలయంలో ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించి సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం బదిలీపై వెళ్తున్న సిబ్బందికి గ్రామ పెద్ద ఇందుపూరి రామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎస్.రాజగోపాల్ మాట్లాడుతూ.. సచివాలయ సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిజిటల్ అసిస్టెంట్ ఎం.శ్యాంసుధాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.భారతి, పంచాయతీ సెక్రెటరీ బి.కృపమై, ఏఎన్ఎం అమల పాల్గొన్నారు.

# ఎండి బషీర్‌ని సన్మానించిన ఎమ్మెల్యే, మున్సిపల్ సిబ్బంది

**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఉండాలని ఒక ప్రత్యేకమైన ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినెల మూడవ శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలు భాగస్తులై ప్రదేశాలను ప్రభుత్వ కార్యాలయాలను ప్రైవేటు కార్యాలయాలను శుభ్రం చేసుకోవాలని పిలుపును ఇవ్వడం జరిగింది. ఆ పీలు పుని అందుకున్న కావలి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ 19వ తేదీ తిరుపతికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రావడం జరిగింది. తిరుపతిలో నిర్వహించిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర ప్లాస్టిక్ రహితని అంతం ఎస్‌ఐ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా సానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్‌కు అవార్డు ప్రధానం చేశారు. తను చేసిన కార్యక్రమానికి అందించిన సేవలకు గుర్తింపు ఈ అవార్డుని అందుకున్నారు. ఈ అవార్డు గ్రహీతకు మంగళవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఎండి బషీర్ ను అభినందించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషన్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది సేవతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో



కావలి మున్సిపాలిటీకి ఈ అవార్డు రావడం ఎంతో గర్వంగా ఉందని శానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు కూడా బాధ్యతాయుతంగా పనిచేసే ఇంకా కావలికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గంగపట్నంలో నూతన స్మశాన భవన ప్రారంభోత్సవం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** గంగపట్నంలో కొండూరు దశరథ రామిరెడ్డి వధాన్యతతో నిర్మించిన నూతన స్మశాన భవనాన్ని శ్రీ లలిత మహేశ్వరి ఆశ్రమం ఇందుకూరుపేట పీఠాధిపతి బ్రహ్మ శ్రీశ్రీశ్రీ డాక్టర్ రామాయణం మహేష్స్వామి ప్రారంభించారు. దశరథ రామిరెడ్డి జన్మభూమికి సేవాభావంతో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. కీర్తిశేషులు కొండూరు రామిరెడ్డి లలితమ్మ దంపతుల జ్ఞాపకార్థం తనయుడు దశరథరామిరెడ్డి, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు. శ్రీనివాసులు రెడ్డి పంబాల జనార్దన్ రెడ్డి, ఆవుల మహేందర్ రెడ్డి, సిగినం సుబ్రమణ్యం మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ స్వామి మాట్లాడుతూ.. గంగపట్నం గ్రామానికి ఈశాన్య భాగంలో ఈ స్మశానం ఉండడం చాలా విశేషమని, డబ్బును సంపాదించడమే కాకుండా వాటిని సద్వినియోగం చేయడం ప్రధానమని, జన్మభూమి రుణాన్ని తీర్చుకుంటున్న దశరథరామిరెడ్డి కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. ఇంకా అనేక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, మావులూరు శ్రీనివాసులురెడ్డి తమకు సంపూర్ణ సహకారాలను అందించడం సంతోషదాయకమని, గ్రామంలో పెద్దలు కూడా సహకరించడం శుభదాయకమని పరమశివుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి, చక్కని వాతావరణంతో రుద్ర భూమిని స్థానికుల సహకారంతో నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో సహకరించిన మిత్రులు నాయకులు అధికారులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కరటంపాడు, బి.చిరువెళ్ళల్లో పొలంపిలుస్తోంది

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని కరటంపాడు గ్రామ సచివాలయంలో, బోయలచిరువెళ్ళ రైతుసేవాకేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్‌బాబు ప్రసంగిస్తూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్జిడిలు, అమలుచేస్తున్న పథకాలను వివరించారు. అన్నదాతసుఖీభవ పథకంలో పేర్లు నమోదుకాని రైతులు బుధవారం లోగా సంబంధిత రైతుసేవాకేంద్రంలో గ్రీవెన్స్‌ద్వారా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఏపిసిఎన్ఎఫ్, ఐసిఆర్‌పి పుట్టుబోయిన సుబ్బరాయుడు ప్రకృతివ్యవసాయం ఆవశ్యకత, తద్వారా లభించే ప్రయోజనాలను గురించి వివరించారు. రైతులు ప్రకృతివ్యవసాయ విధానాలను ఆచరించి ప్రయోజనం పొందాలని ఆయన కోరారు. అనంతరం మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు ఆధ్వర్యంలో క్షేత్రపరిశీలన గావించారు. పొలాల్లో సాగులో ఉన్న పైర్లను పరిశీలించారు. వరిలో సస్యరక్షణ, రైతులు ఆచరించాల్సిన పద్ధతులను కిషోర్‌బాబు



వివరించారు. ఎరువులయాజమాన్యంపై రైతుల సందేహాలను ఆయన తీర్చారు. ఎరువులను విచక్షణారహితంగా వాడకుండా దపదపాలుగా పైరుకు అందించడం వలన ఖర్చులు తగ్గించుకోవడమేకాకుండా పురుగులు మరియు తెగుళ్ళబారిన పడకుండా పైరును కాపాడుకోవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు ఎస్.మంజుల, లక్ష్మీలహరి, రైతుసంఘ నాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, మంతు యానాదిరెడ్డి, పేర్నాటి మాల్యాద్రిరెడ్డి, కరటంపాడు, బోయలచిరువెళ్ళ, ఆరవేడు, ఏ.జంగాలపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా కార్యదర్శిగా కరటంపాటి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు కరటంపాటి సుధాకర్‌ను బిజెపి జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు సీపారెడ్డి వంశీధర్‌రెడ్డి ప్రకటించారు. సీనియర్ బిజెపి నాయకుడైన కరటంపాటి సుధాకర్ గతంలో పట్టణ, రూరల్‌మండల, జిల్లా స్థాయి పదవులు నిర్వహించారు. అనాదిగా ఆయన బిజెపిలోనే కొనసాగుతున్నారు. ఒకదపా ఎంపిటిసి మెంబర్‌గా కూడా వ్యవహరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం, పార్టీబలోపేతం కోసం తనవంతుగా విశేషప్రయత్నాలు చేస్తుండే కరటంపాటి సుధాకర్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల ఆపార్టీశ్రేణులు, వివిద ప్రజాసంఘాల వారు హర్షం వ్యక్తం చేశారు. సుధాకర్ బిజెపిలో అత్యంత ముఖ్యనాయకులైన ఎం.వెంకయ్యానాయుడు తదితరులందరితో అత్యంత సాన్నిహిత్యం ఉంది. ఆయనను తమ పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిద ప్రజాసంఘాల నాయకులు అభినందించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తనపై ఎంతో విశ్వాసం ఉంచి తనను గుర్తించి పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించడం సంతోషదాయకమని, నియమించిన జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులందరి సమిష్టి సహకారంతో పార్టీ బలోపేతానికి, పటిష్టతకు తనవంతుగా చిత్తశుద్ధితో శ్రమించి కృషి చేస్తానన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి భాగస్వామ్య కూటమిప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి తమ పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతుగా కృషిచేస్తానని సుధాకర్ పేర్కొన్నారు.

# కార్డుదారులకు రేషన్ సరుకులు అందించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని చౌకదుకాణాల డీలర్లు రేషన్ కార్డ్ దారులందరికి ప్రతినెల తప్పనిసరిగా రేషన్ సరుకులు అందించాలని తాసిల్దార్ ఎల్.రామ్మోహన్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకాలంలో డీడీలు చెల్లించాలన్నారు. ప్రతి కార్డుదారునికి ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. చౌకదుకాణాల పరిధిలోని దివ్యాంగులు, వృద్ధులకు డీలర్లు ఇంటికి వెళ్లి సరుకులు అందించాలన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12వరకు, సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8వరకు రేషన్ కార్డుదారులకు షాపులో అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. డీలర్లు ఆథరైజేషన్ రెన్యువల్ చేయించుకోవాలన్నారు. సమావేశంలో డిటీ షాజియా, డీలర్లు పాల్గొన్నారు.

# బదిలీ అయినా సచివాలయ ఉద్యోగులకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి సచివాలయంలో వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర మండలాలకు బదిలీ అయిన ఉద్యోగులకు సచివాలయంలో మంగళవారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం శకునాలపల్లి, పుల్లాయిపల్లి సర్పంచులు కే.వెంకటేశ్వర్‌రెడ్డి, కె.శ్యామలాదేవి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరగ్గా ముఖ్య అతిథిగా ఎంపీడీవో అప్పాజీ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమన్నారు. సచివాలయ ఉద్యోగులు ఎక్కడ పనిచేసిన ఆ సచివాలయానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం వారి సేవలను కొని యాడి, శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డీడీఓ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# వేమూరి చొరవతో పంచాయతీ పైపులైన్ మరమ్మత్తులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చంద్ర పడియ గ్రామంలో త్రాగునీరు పైప్ లైన్ మరమ్మతుల గురై వృధాగా నీరు పోతుంది. నీరు కలుషితం అవడం చూసిన గ్రామస్తులు పైపులైన్ మరమ్మత్తులు చేయించాలని స్థానిక సాగునీటి సంఘం అధ్యక్షుడు వేమూరి దొర స్వామినాయుడు దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన దొరస్వామి నాయుడు తన సొంత నిధులను వెచ్చించి జెసిపితో మరమ్మతులు గురైన పైపులైను గుర్తించి మరమ్మత్తులు చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది. ఎంతో గ్రామస్తులు వేమూరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వేమూరి పెద్ద మస్తానయ్య మక్కిన తిరుపతయ్య కొంపల్లి వెంకటనారాయణ ఏనుగంటి సాంబయ్య తదితరులున్నారు.